## ప్రారంభ సభ

ది. 28-05-2020 సమయం : ఉ॥ 11 నుండి 12-45 వరకు

సభాధ్యక్షులు : **ఆచార్య కె. శ్రీరమేష్**
ప్రిన్సిపాల్,
ఆర్ట్స్ & కామర్స్ కళాశాల
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

ముఖ్య అతిథి : **ఆచార్య మొక్కా జగన్నాథరావు**
ఉపకులపతి,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథి : **ఆచార్య పి. వరప్రసాదమూర్తి**
రెక్టార్,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

విశిష్ట ఉపన్యాసకులు : **ఆచార్య జి. యోహాన్ బాబు**
తెలుగు శాఖాధ్యక్షులు,
ఆంధ్రవిశ్వ కళాపరిషత్

**ఆచార్య బత్తెన కృష్ణారెడ్డి**
ఫాజిల్స్ కార్యదర్శి,
తిరువనంతపురం

## ముగింపు సభ

ది. 29-05-2020 సమయం : ఉ॥ 11 నుండి 12-45 వరకు

ముఖ్య అతిథి : **ఆచార్య బి. గంగారావు**
రిజిస్ట్రార్,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

విశిష్ఠ అతిథి : **డా॥ ఎల్.వి.కె. రెడ్డి**
రిజిస్ట్రార్,
విక్రమసింహపురి విశ్వవిద్యాలయం

విశిష్ట ఉపన్యాసకులు : **ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్**
తెలుగు అధ్యయన శాఖ,
మద్రాస్ విశ్వవిద్యాలయం

**ఆచార్య ఎన్.వి. కృష్ణారావు,**
తెలుగుశాఖాధిపతి,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

## సదస్సు నిర్వహణ మండలి

అధ్యక్షులు
**ఆచార్య మొక్కా జగన్నాథరావు,** ఉపకులపతి
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

ఉపాధ్యక్షులు
**ఆచార్య బి. గంగారావు,** రిజిస్ట్రార్
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

గౌరవ సభ్యులు
**ఆచార్య కె. శ్రీరమేష్,** ప్రిన్సిపాల్
ఆర్ట్స్ & కామర్స్ కళాశాల, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
**డా॥ వి. పెర్సిస్,** ప్రిన్సిపాల్
యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
**డా॥ కె. రమణేశ్వరి,** ప్రిన్సిపాల్
యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
**డా॥ కె. సుబ్బారావు,** ప్రిన్సిపాల్
యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

కన్వీనర్
**డా॥ తరపట్ల సత్యనారాయణ**
తెలుగుశాఖాధిపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

**కో-కన్వీనర్స్ :**
డా॥ కె.వి.ఎన్.డి. **వరప్రసాద్,** సహాయాచార్యులు, తెలుగు విభాగం
డా॥ **టి. వాసు,** సహాయాచార్యులు, తెలుగు విభాగం
డా॥ **డి. లక్ష్మీనరసమ్మ,** సహాయాచార్యులు, తెలుగు విభాగం
డా॥ **జి. ఎలీషా బాబు,** సమన్వయకర్త, విద్యావిభాగం
డా॥ **పి. లక్ష్మీనారాయణ,** సమన్వయకర్త, ఆర్థికశాస్త్ర విభాగం
డా॥ **వరహాల దొర,** సహాయాచార్యులు, విద్యా విభాగం

**సాంకేతిక సహకారం :**
**సాలి రాజా,** పి.హెచ్‌డి, జె.ఆర్.ఎఫ్., పరిశోధక విద్యార్థి
**మామిడి మౌనిక,** పి.హెచ్‌డి, జె.ఆర్.ఎఫ్., పరిశోధక విద్యార్థిని

# ఆహ్వానం

**Telugu webinar 2020**

# అంతర్జాల తెలుగు సదస్సు

**COVID 19**

**28 - 29 మే 2020**

**ఉదయం గం॥ 11-00 నుండి గం॥ 12-45 వరకు**

అంశం

## తెలుగు సాహిత్యం - సామాజిక చైతన్యం

నిర్వహణ :
**తెలుగు శాఖ**
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**
రాజరాజనరేంద్ర నగర్,
రాజమహేంద్రవరం - 533296.

**For Registration : https://forms.gle/fHEq9JFDa8KYkTBn9**

**సంక్షిప్తంగా రాజమహేంద్రవరం :**

శతాబ్దాల చరిత్రగల రాజమహేంద్రవరం సాంస్కృతిక రాజధానిగా, వేద నాదాలతో విలసిల్లిన పవిత్ర గోదావరి నదీ ప్రాంతంగా, భారతాంధ్రీకరణకు శ్రీకారం చుట్టిన నన్నయ నడయాడిన సీమగా, సంఘ సంస్కరణకై తన దేహాన్ని, గేహాన్ని, సర్వస్వాన్ని త్యాగం చేసిన కందుకూరిని కన్నభూమిగా, తన జీవితాన్ని, జీతాన్ని జానపద విజ్ఞాన సేకరణకు ధారపోసిన జానపద వాఙ్మయోద్ధారకుడు నేదునూరి గంగాధరానికి జన్మనిచ్చిన సీమగా, ఇంకా ఎంతో మంది కళాకారులకు, సాహితీ వేత్తలకు నిలయంగా నిలిచింది రాజమహేంద్రవరం. వీటితోపాటుగా ప్రాచీన, ఆధునిక దేవాలయాలు, కట్టడాలన్ని రాజమహేంద్రవరం ప్రాచీనతకు, చరిత్రకు, సంస్కృతికి చిహ్నాలుగా ఎన్నో కనిపిస్తాయి.

**అభివృద్ధిపథంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం :**

ఉభయ గోదావరి జిల్లాల ప్రజల ఆకాంక్ష మేరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి చేతుల మీదుగా ఏప్రిల్ 22, 2006లో స్థాపించబడింది. మొదటిగా 6 కోర్సులతో ప్రారంభమైన విశ్వవిద్యాలయం ప్రస్తుతం - 95 యు.జి., 38 పి.జి. కోర్సులతో విస్తరించి అభివృద్ధి పథంలో పయనిస్తుంది.

**"సర్వత్రా విద్యయా వర్ధతే ప్రజా"** అనే నినాదంతో విశ్వవిద్యాలయం పయనిస్తుంది. 2012లో ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న 237 డిగ్రీ కళాశాలలు నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధంగా వచ్చాయి. ప్రస్తుతం సువిశాలమైన ప్రాంగణంలో, నూతన భవన నిర్మాణాలతో, కాలేజి ఆఫ్ ఆర్ట్స్ & కామర్స్, కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, కాలేజ్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీగా విభజింపబడి కాకినాడ, తాడేపల్లిగూడెంలో 2 పీజీ సెంటర్లతో లక్ష 25 వేల మంది విద్యార్థులతో, 435 అనుబంధ కళాశాలలతో నడుస్తుంది.

విశ్వవిద్యాలయ **ఉపకులపతి ఆచార్య మొక్క జగన్నాథరావు గారు** ఆధునిక కాలానికి తగ్గట్టుగా బోధన, పరిశోధన, ఉపాధి, ప్రధాన ధ్యేయంగా నూతన ఆవిష్కరణలతో సరిక్రొత్త ప్రణాళికలతో విశ్వవిద్యాలయ పురోభివృద్ధికి కృషిచేస్తున్నారు.

**సదస్సు లక్ష్యం :**

ప్రస్తుతం ప్రపంచం కరోనా కబంధ హస్తాలలోపడి రోగగ్రస్తంగా మారింది. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతి భయంకరమైన వ్యాధి కరోనా. దీని బారిన పడి లక్షల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇప్పటి వరకు కని వినీ ఎరుగని వింతవ్యాధి కరోనా. అటువంటి వ్యాధి నియంత్రణలో ప్రజలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాయి. అందరూ లాక్‌డౌన్‌ను పాటిస్తూ భయం భయంగా బ్రతుకుతున్నారు. ఈ సందర్భంలో కరచాలనాలు, కలిసి జీవించే జనజీవన శైలి పూర్తిగా కనుమరుగైయ్యింది. అందుకే కవులు, రచయితలు, కళాకారులు తమ తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో కలాలను, గళాలను సంధించి కృతకృత్యులయ్యారు.

**హితేన సహితస్య భావః సాహిత్యం** అన్నారు. సమాజానికి హితాన్ని కలిగించడమే కాకుండా సామాజిక స్పృహను చైతన్యాన్ని రగిలించే అతిశక్తివంతమైన సాధనం సాహిత్యం. ప్రాచీన సాహిత్యం మొదలుకొని ఆధునిక సాహిత్యం వరకు అనేక ప్రక్రియల ద్వారా అనేక మంది రచయితలు, కవులు, కళాకారులు పరిశోధకులు సామాజిక చైతన్యాన్ని కలిగించి సమసమాజ స్థాపనకు, నవసమాజ స్థాపనకు బాటలు వేసారు. ఇప్పటివరకు వచ్చిన అనేక ధోరణులు, ఉద్యమాలు సామాజిక చైతన్యాన్ని కలిగించే ఉద్దేశ్యంతోనే ఉద్భవించాయి. ఈ సందర్భంగా ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం వరకు సామాజిక చైతన్యాన్ని కలిగించడానికి ఏవిధమైన రచనలు వచ్చాయో తెలుసుకునే ప్రయత్నమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం.

**తెలుగుశాఖ ప్రత్యేకత**

ఇప్పటి వరకు తెలుగుశాఖ 24 జాతీయ, అంతర్జాతీయ సదస్సులను, కార్యశాలలను నిర్వహించడంతో పాటు అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవాలను, మాతృభాషా దినోత్సవాలను నిర్వహించింది. వీటితోపాటు శతకవి సమ్మేళనం, శతమహిళా కవిసమ్మేళనం, మహిళా అష్టావధానం వంటి కార్యక్రమాలను నిర్వహించి తెలుగు, సాహిత్య, సాంస్కృతిక భాషా పరిరక్షణకు విశేషమైన కృషిచేస్తూ కాలానికి అనుగుణంగా ఇపుడు అంతర్జాల తెలుగు సదస్సును నిర్వహిస్తుంది. ఇది అధ్యాపకులకు, పరిశోధకులకు, సాహితీ మిత్రులకు ఉపయుక్తం కాగలదని ఆశిస్తున్నాం.

**విశిష్ట ఉపన్యాసాలు**

**ఆచార్య పి. వరప్రసాదమూర్తి**
ప్రాచీన సాహిత్యం - సామాజిక చైతన్యం

**ఆచార్య జి. యోహాను బాబు**
నవలా సాహిత్యం - సామాజిక చైతన్యం

**ఆచార్య మాడభూసి సంపత్ కుమార్**
ఆధునిక కవిత్వం - సామాజిక చైతన్యం

**ఆచార్య ఎన్.వి. కృష్ణారావు**
వచన కవిత్వం - సామాజిక చైతన్యం

**డా॥ ఎల్.వి.కె. రెడ్డి**
మాధ్యమాలు - సామాజిక చైతన్యం

**ఆచార్య బత్తిన కృష్ణారెడ్డి**
జానపద విజ్ఞానం - సామాజిక చైతన్యం

**రిజిస్ట్రేషన్ పద్ధతి :**

ఆసక్తిగల కళాశాల విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆచార్యులు, పరిశోధకులు, **తెలుగు సాహిత్యం, సామాజిక చైతన్యం** అనే అంశంపై జరగబోవు తెలుగు సాహితీ సదస్సునకు ఆన్‌లైన్‌లో మీపేరును, మీ సమాచారాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు చివరి తేది ది. 26-05-2020. సదస్సు ఆన్‌లైన్‌లోనే జరుగును. ఇచ్చిన సమయానికి ఆన్‌లైన్‌లో పాల్గొనవలెను. పాల్గొన్న సభ్యులకు ఈ-సర్టిఫికెట్ ఇవ్వబడును.

**రిజిస్ట్రేషన్ కొరకు ఈ క్రింద వెబ్‌సైట్‌ను లాగిన్ అవ్వండి.**

For Registration : https://forms.gle/fHEq9JFDa8KYkTBn9

సమాచారం కొరకు కన్వీనర్ :

**డా॥ టి. సత్యనారాయణ,** సెల్ : 9290630752

**For Registration : https://forms.gle/fHEq9JFDa8KYkTBn9**